**విజయవాడ నగర పోలీస్ కమీషనర్  కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.21.12.2018.**

# ఈవ్‌టీజింగ్ పాల్పడుతూ పట్టుబడ్డ 47 మందికి ఈవ్‌టీజర్స్‌కు కౌన్సిలింగ్

సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు క్షేత్రస్థాయిలో పరిష్కార మార్గాలు చూపి వారికి తగు రీతిలో న్యాయం చేసి, మరియు వారికి సాధికారికతను అందించేందుకు, మహిళలకు భద్రత మరియు రక్షణ కలిగించేందుకు విజయవాడ పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు పోలీస్ శాఖ కృషి చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా నగరంలో సమస్యాత్మక ప్రదేశాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో మహిళలు మరియు యువతులను ఈవ్‌టీజింగ్ చేస్తున్న వ్యక్తులను “మహిళా రక్షక్” బృందాలు అదుపులోకి తీసుకుని, పట్టుబడ్డ ఈవ్‌టీజర్లలో మార్పు తీసుకువచ్చేందుకు కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్న విషయం విధితమే.

ఈ నేపథ్యంలో ఈ మధ్య కాలంలో విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ కళాశాలలు, స్కూల్స్ పరిసర ప్రాంతాల్లో ఈవ్‌టీజింగ్ చేస్తూ పట్టుబడిన 47 మంది ఈవ్‌టీజర్స్‌కు ది.21.12.2018న మహిళా పోలీస్‌స్టేషన్ నందు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో మహిళా పోలీస్‌స్టేషన్ ఏసిపి శ్రీ వి.వి.నాయుడు గారు మాట్లాడుతూ...ప్రస్తుత పరిస్థితులలో విధ్యార్థులు బేసిక్స్ గైడెన్స్ లేకుండా చదువుతున్నారని, తల్లి దండ్రులు ఎంతో కష్టపడి పిల్లలని చదివిస్తుంటే చాలా మంది భాధ్యత లేకుండా తిరుగుతున్నారని, తల్లి దండ్రులు సంపాదించే సంపాదన కన్నా వీరు చేసే ఖర్చు ఎక్కువగా వుంటుందని ఏసిపి గారు అన్నారు. కళాశాలలు, స్కూల్స్ మరియు వివిద ప్రాంతాలలో అమ్మాయిలను ఈవ్‌టీజింగ్ చేస్తూ పట్టుబడిన యువత ఎక్కువగా ప్రేమ పేరుతో మైనర్ బాలికలను నగరానికి బయట ప్రదేశాలకు తీసుకు వెళ్ళుతున్నారని, ఈ పట్టుబడిన వారు నున్న, రామవరప్పాడు ఫ్లైఓవర్, ముస్తాబాద్, కొండపల్లి కిల్లా, గుణదల కొండ, పద్మావతీ ఘాట్, కృష్ణవేణి ఘాట్ ప్రాంతాలలో ఎక్కవగా మైనర్ బాలికలను తీసుకొని వెళ్తున్నారని, ఆయా ప్రదేశాలలో మహిళా రక్షక్ సిబ్బంది తిరిగి వారిని పట్టుకుని మైనర్ బాలికలకు కౌన్సిలింగ్ ఇచ్చి వారి తల్లిదండ్రులకు తెలియకుండా తీసుకొని వెళ్ళితే చట్టప్రకారము చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నిర్భయా చట్టం మరియు ఇతర చట్టాల గురించి వారికి తెలియచేసి ఇక నుండి అయిన వారిలో మార్పు రావాలని తెలిపారు. మరలా ఈవ్‌టీజింగ్ చేస్తు పట్టుపడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందిని, అలాగే త్రిపుల్ రైడింగ్ చేయడం మరియు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలను పాటించకుండా తప్పులు చేసి ప్రమాదాలకు గురై అనేక కుటుంబాలు నష్టపోతున్నారని ఈ సందర్భంగా ఈవ్‌టీజర్‌లకు ఏసిపి గారు తెలియజేయడమైనది.

ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో మహిళా పోలీస్‌స్టేషన్ ఏసిపి శ్రీ వి.వి.నాయుడు, మహిళా మిత్ర కౌన్సిలర్‌లు శ్రీ నాగేశ్వరరావు, శ్రీ నారాయణ, దుర్గాదేవి, మాలతి, సునీత, సూజాత మరియు మహిళా రక్షక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --